క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతు పనుల కారణంగా సోమవారం ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ హన్మంత్‌రావు తెలిపారు.

- ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సలీంనగర్ మిల్క్‌బూత్, రేస్‌కోర్స్ రోడ్, మజీద్, సిరిపురం కాలనీ, దక్కన్ టవర్స్ పరిసర ప్రాంతాలు
- ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ప్రశాంత్‌నగర్, జాంజాం పరిసర ప్రాంతాలు
- ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు సైదాబాద్ 2ఆర్‌టీ మెయిన్ రోడ్, వెంగళ్‌రావ్ పీటీ, సైదాబాద్, రామాలయం, ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, లక్ష్మీనగర్ సాయిబాబా టెంపుల్ పరిసర ప్రాంతాలలో కరెంట్ ఉండదని డీఈ తెలిపారు.

చంపాపేట: విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా చంపాపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్‌కో ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు. దుర్గాభవానీనగర్, మాదన్నపేట 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఐఎస్‌సదన్, డీఎస్‌నగర్, సెంట్రల్ ఎక్సైంజ్, ఈస్ట్ మారుతీనగర్, యాదగిరి నగర్, దుర్గాభవానీనగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

జనాభా దామాషా ప్రకారం యాదవ్‌లకు సీట్లివ్వాలి



సమావేశంలో పాల్గొన్న యాదవ కుల సంఘాల నాయకులు

నాగోలు: యాదవుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ పార్టీలు యాదవ్‌లకు సీట్లు ఇవ్వాలని యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగోలు శుభం కన్వెన్షన్‌లో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో యాదవ కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమాజంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అన్యాయాల్ని ఎదుర్కోవాలని అందుకు న్యాయవ్యవస్థను తగిన విధంగా ఉపయోగించుకోవాలన్నారు. అన్ని యాదవ కుల సంఘాలు రాజకీయ పార్టీల సీట్ల సాధన దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ్ మహాసభ జాతీయ నాయకులు చింతల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆగస్టు 13వ తేదీన సరూర్‌నగర్ మైదానంలో లక్షలాది మందితో బహిరంగ సభ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.


సంప్రదాయ విలువల గురించి వివరించాలి



కేవీ రమణాచారిని సన్మానిస్తున్న శ్రీవైష్ణవ సేవాసంఘు సభ్యులు

మన్సురాబాద్: సంప్రదాయ విలువలు నేటి యువతకు అలవాటు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, తెలంగాణా బ్రాహ్మణ పరిషత్తు చైర్మన్ డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. ఎల్‌బినగర్ చంద్రపురి కాలనీలో ఆదివారం ఉభయ వేదాంత సభలు ముగిసాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి సభలు ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అఖిల భారత సర్వీసులు(ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫెస్) చదుకోవాలనే శ్రీవైష్ణవ ఉత్సాహవంతులకు అన్నిరకాల ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. కేవీ రాఘవాచార్య స్మృత్యాంజలిగా జరిగిన సభలకు చిలుకమర్రి లక్ష్మీనాథాచార్యులు అధ్యక్షత వహించారు.

బీఆర్‌ఎస్‌ను ప్రజలు గద్దె దింపాలి



హస్తినాపురం: మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన తరుణం ఆసన్నమైందని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సంతోషిమాతా కాలనీలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పి.నరేశ్‌యాదవ్‌తో కలిసి మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపి కార్యక్రమాన్ని రంగారెడ్డి ఆదివారం నిర్వహించారు. మరో మారు ప్రజలను నిరుద్యోగ యువకులను మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, అమరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గం



వనస్థలిపురం ఎఫ్‌సీఐ కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



హాజరైన వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి నగరంలోని ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనస్థలిపురం డివిజన్ పరిధి లోని ఎఫ్‌సీఐ కాలనీలో జరిగిన వివిధ కాలనీల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు తమ కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రణాళికాబద్ధంగా కాలనీలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. కరోనా సమయం మినహాయించి గత 5 సంవత్సరాలుగా ఎల్‌బీనగర్‌లో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని అన్నారు. పెరుగుతున్న జనాభా, వాహనాలు, ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎల్‌బీనగర్‌లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాబోయే తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా దీర్ఘ కాలిక ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందని, అందులో భాగంగా ఎల్‌బీనగర్ కొత్తపేటలో రూ. 1200 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మిస్తోందని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు, బస్సులు తదితర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఇతర ఎమ్మెల్యేలు చేసిందేమి లేదని, పార్కులు, ప్లే గ్రౌండ్‌లు, స్విమ్మింగ్ పూల్‌లు, కమ్యూనిటిహాళ్ల నిర్మాణం తన హయాంలోనే జరిగాయని అన్నారు. నాగోలులో అంతర్జాతీయ స్థాయిలో స్మశాన వాటిక నిర్మాణం చేశామని, రాబోయే రోజుల్లో ఆటోనగర్ వద్ద అంతర్జాతీయ స్థాయిలో బస్ టెర్మినల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కాలనీలలో నెలకొన్న రోడ్ల ప్యాచ్‌వర్క్ పనులు, డ్రైనేజి సమస్యలు, కమ్యూనిటిహాళ్ల నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర సమస్యలను ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తమ ఉనికి కోసం కనిపిస్తున్న అభివృద్ధిని మరచి రాజకీయ లబ్ది కోసం వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు గంగుల కృష్ణారెడ్డి, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, ఈశ్వరమ్మ యాదవ్, సిరిగిరి రాంరెడ్డి, ఖైసర్, పీవీఎన్.రావు, వేములయ్యగౌడ్, ఆనంద్‌రాజ్, శ్రీనివాస్‌యాదవ్, అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ అభివృద్ధి ఫలాలు అందాలి



గడప గడపకు బీజేపీ ప్రచారంలో పాల్గొన్న మెద్దు లచ్చిరెడ్డితో అశోక్‌కుమార్

ఎల్‌బీనగర్: మోదీ సర్కార్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రచారం చేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మెద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన బీజేపీ అల్పకాలిక విస్తారక్ అశోక్‌కుమార్‌తో కలసి డివిజన్ పరిధిలోని సచివాలయనగర్, గౌతమీనగర్, సాహెబ్‌నగర్ కాలనీలలో ఇంటింటికీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. అనంతరం బీఎన్‌రెడ్డిలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో లచ్చిరెడ్డి మాట్లాడుతూ...బీజేపీని బూత్‌స్థాయి నుంచి మరింత మలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని గుర్తుచేశారు. అనంతరం ఆయన వెంకటేశ్వర కాలనీలో పాదయాత్ర నిర్వహించి కాలనీ లేఅవుట్ బోర్డును ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్, నాయకులు విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, శివశంకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు కృష్ణ, వెంకటేష్, లక్ష్మణాచారి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కుమారస్వామిగౌడ్



నియామకపత్రాన్ని అందుకుంటున్న నాతి కుమారస్వామిగౌడ్

మన్సూరాబాద్: అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మన్సూరాబాద్ డివిజన్ అమ్మదయకాలనీకి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాతి కుమారస్వామి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్ ఉత్వర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని చింతలకుంటలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన గౌడ సంఘం పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి మిద్దెల మల్లేషంగౌడ్, చింతలూరు దీపగౌడ్, మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చింతల పద్మాగౌడ్, గ్రేటర్ అధ్యక్షురాలు కొండ నళినిగౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లీఖార్జునగౌడ్, కృష్ణగౌడ్, బొడిగే లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు బీజేపీకే



కేరళ రాష్ట్ర బీజేపీ విస్తారక్ మోహన్‌జీని సత్కరిస్తున్న నాయకులు

చంచల్‌గూడ: ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు మోదీకే ఉందని కుర్మగూడ డివిజన్ అధ్యక్షుడు బండ వెంకట్‌రెడ్డి అన్నారు. కేరళ రాష్ట్ర నుంచి వచ్చిన స్వల్పకాలిక విస్తారక్ మోహన్‌జీ కుర్మగూడ డివిజన్ పరిధిలో పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. పార్టీని అన్ని వర్గాల్లో మరింత పటిష్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రథకాలు అర్హులందరు లబ్ధిపొందేలా కృషి చేయాలని మోహన్‌జీ సూచించారు. అనంతరం భాగ్యనగర్ జిల్లా బీజేపీ కామర్స్, ట్రేడర్ సెల్ కన్వీనర్ నర్రి సాయికిరణ్ నివాసంలో సామూహిక భోజనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు తంగెళ్ల సుధీర్, ఉగాది మహేష్, రాచూరి శ్రీకాంత్, దర్శనం ప్రదీప్, అజయ్, మోహన్‌కృష్ణ, కార్తీక్, శశాంక్‌లు పాల్గొన్నారు.

టార్గెట్ బాల్ జట్టుకు ఘన స్వాగతం

లింగోజిగూడ: ఇటీవల హర్యానాలో జరిగిన జాతీయ స్థాయి జూనియర్ టార్గెట్ బాల్ పోటీలో పాల్గొని ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న బాలురు, మిక్స్‌డ్ జట్టు లింగోజిగూడ పల్లవి ఇంటర్‌నేషనల్ విద్యార్థులకు ఘన స్వాగతం లభించింది. తెలంగాణ టార్గెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో స్వాగతం పలికి పాఠశాల వరకు ర్యాలీ తీశారు. అనంతరం జట్టు క్రీడాకారులను సత్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రేవంత్, తెలంగాణ కోచ్ పి.సందీప్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తెలంగాణ జూనియర్ టార్గెట్ బాల్ జట్టుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

సాయిచంద్‌కు ఘన నివాళులు



సాయిచంద్‌కు నివాళులు అర్పిస్తున్న రాముతో ఉద్యమకారులు

చంపాపేట: తెలంగాణా ఉద్యమ గాయకుడు, ప్రజాకళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతి రాష్ట్రానికే తీరని లోటు అని తెలంగాణా రాష్ట్ర సాధన ప్రముఖ ఉద్యమకారుడు గొనిగనూరు రాము అన్నారు. ఆదివారం ఆయన చంపాపేట చౌరస్తాలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాము మాట్లాడుతూ...సాయిచంద్ మలిదశ తెలంగాణా ఉద్యమ దశలో నిద్రాహారాలు మాని తన గళంతో ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప ప్రజాకళాకారుడు అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సాధన ఉద్యమకారులు లక్ష్మణ్, నాగభూషణం , ఈశ్వర్‌గుప్తా, గౌస్, పాండు, నగేష్, సాయి, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలిన కాంగ్రెస్ నేతలు



ఎల్‌బీనగర్ నుంచి ఖమ్మం జనగర్జన సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నేతలు

మన్సూరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నిర్వహిస్తున్న జనగర్జన సభకు ఎల్‌బీనగర్ కాంగ్రెస్ నేతలు భారీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నేత ఎర్రమల రాంరెడ్డి నేతృత్వంలో చైతన్యపురి నుంచి హయత్‌నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, నాయకులు ఎర్రంబెల్లి సతీష్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, బుడ్డసత్యనారాయణ, మన్నెం వాసుదేవరెడ్డి, దేవిడి రాజేందర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, సచిన్‌రెడ్డి, శశిధర్, చర్ల రమేష్, బుంగ రాజు, యశ్వంత్‌రెడ్డి, శరత్ తదితరులున్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం



మొక్కలు నాటుతున్న డీసీ మారుతీ దివాకర్‌తో సీఐ జలంధర్‌రెడ్డి

చంపాపేట: మొక్కలు నాటి వాటిని ప్రత్యేక జాగ్రత్తలతో పెంచటంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ మారుతీ దివాకర్‌అన్నారు. ఆదివారం బీఎన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో వనస్థలీపురం సీఐ దేప జలంధర్‌రెడ్డితో కలసి కాలనీ వీధులలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ జగన్, లైట్ స్వచ్చంద సంస్థ అధ్యక్షులు శ్యామలాదేవి పాల్గొన్నారు.

ఘనంగా పంచముఖి ఆంజనేయస్వామి వార్షికోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మన్సూరాబాద్: డివిజన్ పరిధి ఆదిత్యానగర్‌కాలనీలోని శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని పంచముఖ ఆంజనేయస్వామి అష్టమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం 8గంటలకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనలు, ఏకవింశత ఘటాభిషేకం, ఆకుపూజ, 9 గంటలకు మన్యుసూక్త హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, ట్రస్టీ, చైర్‌పర్సన్ సంతోషికుమారి, జీకే గుప్తా, నాగరాజు, వీఎస్ఎన్ మూర్తి, రవికుమార్, కామేశ్వర్‌రావు, నాధమునిరెడ్డి, అర్చకులు కొండలచార్యులు పాల్గొన్నారు.

'నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తా'

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నంచేస్తున్నాని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ అధ్యక్షతన కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ఆత్మీయ సమావేశం ఎల్‌బీనగర్‌లోని కుషాల్ హాల్ ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను వివరించారు. తెల్లవారు జామున 3.30 గంటలకు మంచినీరు రావడం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. మహిళా భవనాలు నిర్మించాలని కోరారు. కొన్నిచోట్ల ఓపెన్ నాలల మీద స్లాబ్ వేయకుండా వదిలేశారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గన్నీ ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. ఎల్‌బీనగర్ చౌరస్తాను సిగ్నల్ ఫ్రీగా మార్చామన్నారు. జలమండలి అధికారులతో మట్లాడి మంచి నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో పలువురి చేరిక

మన్సూరాబాద్: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచి అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో ఉందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని పలువురు యువకులు ఆదివారం మన్సూరాబాద్ హిమపురికాలనీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కాలంలో తెలంగాణ అనేక అద్భుత విజయాలను సాధించిందన్నారు. పార్టీలో చేరిన వారిలో శశిదర్, జానీ, కన్నా, సురేష్, వినోద్, మణి, అంజి, వెంకటసాయి, శ్రీకాంత్, కిషోర్, కరుణాకర్‌రెడ్డి, సోమన్నతో పాటు పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

మిగిలిన పనులు పూర్తి చేయాలి: రాధ ధీరజ్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధధీరజ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆర్‌కెపురంలో డివిజన్‌లోని అల్కాపురి, మార్గదర్శికాలనీ, ఎన్‌టీఆర్‌నగర్ తదితర కాలనీలలో పర్యటించారు. కాలనీవాసులను కలసి కాలనీ సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్‌లోని పెండింగి పనులను పరిశీలించారు. డివిజన్‌లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు కాలనీవాసుల అభినందన



కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డికి అభినందనలు తెలుపుతున్న గాయత్రికాలనీవాసులు

మన్సూరాబాద్: డివిజన్ హయత్‌నగర్ పరిధి శ్రీగాయత్రినగర్‌కాలనీవాసులు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులతో సంతోషం వ్యక్తం చేస్తూ ఆదివారం కాలనీలో అభినందన సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మిగిలి ఉన్న పనులను త్వరలో పూర్తి చేసి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంజయ్యగౌడ్, కోశాధికారి సాయి, అరులయ్య, బాలకృష్ణ, చింటూ పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్ కాలనీలో గోరింటాకు మహోత్సవం



చేతులకు అలంకరించుకున్న గోరింటాకుతో జనప్రియ హోమ్స్ మహిళలు

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జనప్రియ హోమ్స్ కాలనీలో ఆదివారం మహిళా మండలి ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు గోరింటాకుతో ఒకరికొకరు చేతులకు వివిధ ఆకృతులతో అలంకరించుకుని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు శ్రీవాణి, పల్లవి, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, సీతమ్మ, లక్ష్మి, మంగళ, జ్యోతిసాయి, జయశ్రీ, యోగితా, శైలజ, జయంతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

- వనస్థలిపురం

కూరగాయల ధరలు



వనస్థలిపురం: సరూర్ నగర్/ వనస్థలిపురం రైతుబజారుల్లో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాట 83, వంకాయ 28, బెండ 45, పచ్చి మిర్చి 95, కాకర 45, బీర 35, క్యాబేజి 18, ఫ్రెంచి బీన్స్ 105, క్యారెట్ 45, దొండ 35, చిక్కుడు 75, గోకర 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 68, ఆలు 20, దోస 21, సొర 15, పొట్ల 23, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 35. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్

నాగోలు: అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం నాగోలు డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ప్రజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు ఎలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. డాక్టర్ వంశీ మోహన్, సీనియర్ బీజేపీ నాయకులు సిద్దాల ఐలయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేశం పాల్గొన్నారు.